:: "శ్రీమద్రామాయణం – **బా ల కా ం డ** – సకలసంపత్ప్రదం" ::

**శ్రీ అన్నమాచార్యుల సంకీర్తన :: (04.08.2021)**

**గానం : శ్రీ గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్**

**01.** పల్లవి : నీవు తురగము మీద నేర్పు మెరయ ।
వేవేలు రూపులై వెదచల్లి తపుడు ॥ ॥ నీవు ॥

**02.** చరణం : పదిలముగ నిరువంక పసిడి పింజల యంప - ।
పొదల తరకసము లొరపులు నెరపగా ।
గదయు శంఖంబు చక్రము ధనుఃఖడ్గములు ।
పదివేలు సూర్యబింబము లైనవపుడు ॥ ॥ నీవు ॥

**03.** చరణం : సొరిది శేషుని పెద్దచుట్టు పెనుకేవడము ।
సిరిదొలక నొకచేత చిత్తగించి ।
దురమునకు తొడవైన ధూమకేతువు చేత ।
ఇరవైన బల్లెమై యేచెనందపుడు ॥ ॥ నీవు ॥

**04.** చరణం : కరకజడతో రమాకాంత జయలక్ష్మి యై ।
తొరలి కౌగిట నిన్ను తొడికి పట్టి ।
చరచె వెను వేంకటస్వామి నిను గెలువుమని ।
మెరుగు కుచకుంభముల మిసిమితోనపుడు ॥ ॥ నీవు ॥

\- - -